# ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం

ఇ.నెం. 8-5-532,కేశవ నిలయం, బర్కత్ పుర, హైదరాబాద్–27

"గురు:బ్రహ్మ:, గురు: విష్ణు: గురు:దేవో మహేశ్వర:
గురు: సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమ:"

మన పవిత్ర భారతావనిలో గురువుకు అత్యంత శ్రేష్టమైన స్థానం కల్పించబడింది. గురువు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపంతో పోల్చబడ్డాడు. అందుకే ఇక్కడ ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా ఉత్కృష్టమైన విద్యా విధానం రూపుదిద్దుకున్నది. మన భారత మాత వేద జననిగా, జగద్గురువుగా విలసిల్లింది. ప్రపంచం కళ్లు తెరువక ముందే సకల శాస్త్రాలు వికసించాయి. ప్రపంచానికి జ్ఞానభిక్ష పెట్టింది మన దేశం.

కానీ వందల సం॥ల విదేశీ దురాక్రమణదారుల పాలన, ఈ సంస్కృతిని నాశనం చేయాలనే కుయుక్తుల వల్ల మన విద్యా వ్యవస్థను కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేసే ప్రయత్నం విదేశీయులు చేశారు. ఈ ప్రయత్నంలో రూపు దిద్దుకున్నదే ప్రస్తుతం మనం అనుసరిస్తున్న "మెకాలే విద్యా విధానం". 1835 లో రూపుదిద్దుకున్న ఈ విద్యా విధానం స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగుతుండడం మన దురదృష్టం. మనకు స్వతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వాలు నియమించిన కొఠారి కమీషన్, యశ్ పాల్ కమీషన్, ఈశ్వరీబాయి కమీషన్, మొదలగు ఎన్నో కమీషన్‌లు భారతీయ విద్యా విధానం ఆవశ్యకతను నొక్కి వక్కానించినా, ప్రస్తుత లోపభూయిష్టమైన విద్యా విధానంను ఆమూలాగ్రం పరివర్తన చేయాలని సూచించినా ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడంతో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టి పోయింది.

ఇటువంటి సమాజం నుండి తయారైన ఉపాధ్యాయులను కేవలం 'చదువుచెప్పడం – వేతనం పుచ్చుకోవడం (BELL AND BILL) మాత్రమే తమ విధి కాదని తెలియ చెపుతూ " చదువు చెప్పడం అనేది ఒక గొప్ప జ్ఞాన దాన మహా యజ్ఞం" అనే ఉదాత్తభావన వారిలో

నిర్మాణం చేస్తూ రాబోయే తరంను సృష్టించే మహోన్నతమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ఉపాధ్యాయులు తమ హక్కుల సాధనకు పోరాటాలు చేస్తూనే విధ్యార్థులను భవిష్యత్ భారత నిర్మాణానికి తోడ్పడే  దేశభక్తులను తయారుచేసే బృహత్తర బాధ్యత గుర్తెరిగి ప్రవర్తించేలా వారిని తయారు చేస్తూ, మన దేశమునకు అవసరమైన భారతీయ విద్యా విధానం సాధించే దిశగా వారిని కర్తవ్యోన్ముఖులుగా చేస్తూ వారికి దిశా నిర్దేశం చేయడానికి;

విధ్యార్థులలో దేశం పట్ల భక్తి భావన, మన సంస్కృతి పరంపరల పట్ల గౌరవం, మన మాతృభూమి పట్ల మమతానురాగాలను, మన సమాజం యెడల సేవా భావం, మన జాతి పట్ల స్వాభిమానం జాగృతమయ్యే విధంగా విధ్యార్థులలో శారీరిక, బౌద్ధిక, ఆధ్యాత్మిక వికాసం కలిగించి వారిని పరిపూర్ణ మానవులుగా తయారు చేసేందుకు అవసరమయ్యే విధంగా;

మన జాతి విశిష్టతలు , మన పూర్వీకులు సాధించిన శాస్త్ర విజ్ఞానం, మనకు గర్వదాయకమైన మన యదార్థ చరిత్ర, ఇక్కడ వికసించిన కళలు, శాస్త్రాలు, మన జీవన మూల్యాలు, తెలియ జేసే ఇతిహాసాలు, వారిలో సశ్చీలమును పెంపొందించే నైతిక విలువలతో కూడిన విధ్యను, దేశ కాల పరిస్థితులకు, దైనందిన జీవితానికి అవసరమైన , వ్యక్తిగత వికాసం, దేశ అవసరాలకు తగినట్లుగా విధ్యార్థి తయారు కాగలిగేటట్లు, జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమించి, ఎదుర్కొని గెలుపొందేందుకు తగిన మనో సంయమనం కలిగించే యోగశాస్త్రం కలిగి ఉండేటట్లు,  మన పవిత్ర భరతమాతను తిరిగి " పరమవైభవ స్థితికి" తీసుకెళ్ళగలిగే "భారతీయ విద్యా విధానం" రూపొందించుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏర్పడింది.

# సంఘ ఆశయములు-ఉద్దేశ్యములు

- ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాలందున్న వివిధ తరగతుల (CADRE) కు చెందిన ఉపాధ్యాయులందరిలోను సమైక్యత, దేశభక్తి, జాతీయభావం, పరస్పర సహకారం పెంపొదించుచూ,

వారి సమగ్ర వికాసమునకు, సంక్షేమమునకు, దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వం కాపాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేయుట.

- విధ్యార్థుల సంపూర్ణ వికాసం కోసం పాటుపడుతూ, సంపూర్ణ అక్షరాస్యతకు మరియు విలువలతో కూడిన విద్యను అందచేయుటకు కృషి చేయుట.
- ఉపాధ్యాయులలో విధి నిర్వహణ సామర్థ్యమును పెంపొందించుటకు కృషి చేయుట.
- మన రాజ్యాంగం పట్ల గౌరవమును, మన జాతీయత పట్ల ఆదరాభిమానాలను పెంపొందించుటకు అనువైన జాతీయ విద్యా వ్యవస్థను రూపొందించి, అమలు చేయుటకు కృషి చేయుట.
- ఉపాధ్యాయులలో ఆత్మవిశ్వాసం, నిస్వార్థ సేవా భావనను వృత్తి పట్ల శ్రద్ధ, అంకిత భావం, గౌరవము, వృత్తి నైపుణ్యములను పెంపొందించుటకు కృషి చేయుట.
- ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు అన్ని కార్యక్రమాలను చేపట్టుట.
- అవసరమైన సమయాలలో ఇతర ఉపాధ్యాయ సంఘాలతో, సామాజిక సేవా సంస్థలతో సమిష్టిగా కార్యక్రమాలు నిర్వహించుట.
- ప్రతి సం॥ గురు పూర్ణిమ(వేద వ్యాస మహర్షి జన్మదినము), రక్షాబంధన్ (రాఖీ పౌర్ణిమ), వసంత పంచమి (సరస్వతీ దేవి జన్మదినం), శ్రీ స్వామి వివేకానంద జయంతి, నూతన సంవత్సరాది (ఉగాది) ఉత్సవములు తప్పనిసరిగా సామూహికంగా నిర్వహించుట.

కావున జాతీయ భావన గల ఉపాధ్యాయ మిత్రులందరు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంలో చేరండి, చేర్పించండి అని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మిమ్ములను సాదరముగా ఆహ్వానిస్తున్నది.

భవదీయ

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ